జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి

చిత్తూరు రూరల్: నగరంలోని కరుమారియ్మ ఆలయంలో ఆదివారం కొంగారెడ్డిపల్లె గంగజాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16, 17వ తేదీల్లో జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం చాటింపు, 16న అమ్మవారి ప్రతిష్ఠ, 17న నిమజ్జనం ఉంటుందని వివరించారు.

నేటి నుంచి గ్రంథాలయాల్లో విజ్ఞాన శిబిరాలు

తవణంపల్లె : వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు సోమవారం నుంచి 11వ తేదీ వరకు గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి లైబ్రేరియన్ సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించనున్నట్లు వెల్లడించారు.

ఐరాల: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం నుంచి జూన్ 16వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ సుజాత తెలిపారు. శిబిరంలో కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, మ్యూజిక్, డ్యాన్స్ తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.

16 నుంచి సంతపేట జాతర



సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ గోపీనాథ్

చిత్తూరు రూరల్: నగరంలోని సంతపేటలో ఈనెల 16 నుంచి రెండు రోజుల పాటు గంగ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, వైఎస్సార్‌సీపీ నేత భూపేష్ గోపీనాథ్ తెలిపారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో జాతర నిర్వహణపై సమావేశం నిర్వహించారు. మంగళవారం చాటింపు వేయించనున్నట్లు వెల్లడించారు. 16న జాతర ప్రారంభమవుతుందని, అంబలి సమర్పణ, కుంభ నైవేద్యం, తమిళ వీధి నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. 17వ తేదీ మధ్యాహ్నం దుర్గమ్మ ఆలయం నుంచి గరిగె తీసుకొచ్చి ఊరేగింపు నిర్వహిస్తామని, అలాగే ఓం శక్తి భక్తులు విన్యాసాలు ఉంటాయని తెలిపారు.

నేడు కంటి వైద్య శిబిరం

బంగారుపాళెం: ఎంపీడీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు మురళీకష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు రోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన వారికి శంకర్ నేత్రాలయలో ఉచితంగా శస్త్రచికిత్స చేయించనున్నట్లు వివరించారు.

నేటి నుంచి పెరుమాళ్లపల్లెలో గంగ జాతర



విశేషాలంకరణలో గంగమ్మ

యాదమరి: మండలంలోని పెరుమాళ్లపల్లెలో సోమవారం నుంచి మూడురోజులపాటు తిరుపతి గంగమ్మ జాతర నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం గ్రామోత్సవం, మంగళవారం ఉదయం అమ్మ వారి విశ్వరూపం దర్శనం ఉంటుందన్నారు. బుధవారం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, సాయంత్రం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

నేడు ఇరువారంపల్లె 'గడప గడపకు'

ఐరాల: మండలంలోని ఇరువారంపల్లె సచివాలయ పరిధిలో సోమవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నిర్మలాదేవి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు హాజరుకానున్న ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొనాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ నేతకు నివాళి



కృష్ణమనాయుడు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల: చిత్తపార పంచాయతీ రాయల్‌చేను గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత కృష్ణమనాయుడు(65) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెంటనే రాయల్‌చేనుకు వెళ్లి కృష్ణమనాయుడి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జనార్ధన్, యువత అధ్యక్షుడు శిలంబరసన్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవియాదవ్ ఉన్నారు.

ప్రజాసమస్యలపై నేడు 'స్పందన'

చిత్తూరు అర్బన్: నగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆర్మ్డు రిజర్వు (ఏఆర్) కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఎలాంటి సమస్య అయినా నేరుగా కలిసి విన్నవించవచ్చని సూచించారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించనున్నట్లు కమిషనర్ జె.అరుణ తెలిపారు. అలాగే వార్డు సచివాలయాల్లో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు స్పందన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే అర్జీదారులు ఇంటి నుంచే కార్పొరేషన్ కాల్ సెంటర్ 0857-2232745, వాట్సాప్ 98499 07885 నంబర్లకు తమ సమస్యలు విన్నవించవచ్చని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

చిత్తూరు రూరల్: మండల రెవెన్యూ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజలు అర్జీలు అందించవచ్చని తహసీల్దార్ కిరణ్ తెలిపారు.

గుడిపాలలో..

గుడిపాల: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ తెలిపారు.













